ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఒడిశా లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో జరిగే పలు కార్యక్రమాల్లో నరేంద్రమోదీ పాల్గొంటారు.

2. భారత ప్రాచీన యోగాను ప్రపంచానికి పరిచయం చేసి అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రాచుర్యం కల్పించిన వ్యక్తి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

3. పశ్చిమ బెంగాల్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి , ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఈరోజు బెంగాల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**PM-ODISHA WB VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఒడిశాలో పర్యటిస్తున్నారు. కాసేపటి క్రితం మయూర్‌భంజ్ జిల్లా పహాడ్‌పూర్‌కు మోదీ చేరుకున్నారు. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలోని పహాడ్‌పూర్ గ్రామంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 68వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొంటారు. మయూర్‌భంజ్ జిల్లాలోని రైరంగ్‌పూర్‌లో మోహన్ చరణ్ మాఝీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యుత్ ,

పారిశ్రామిక మౌలిక సదుపాయాలు , రోడ్డు కనెక్టివిటీ, తాగునీరు, ఆరోగ్యం, విద్య, పర్యాటకం, నీటిపారుదల వంటి కీలక రంగాలకు చెందిన 47 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

పశ్చిమ బెంగాల్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈరోజు హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగే పశ్చిమ బెంగాల్ దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేయడంతో పాటు , పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడత నిధులను విడుదల చేస్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 18 వేల 880 కోట్ల రూపాయలకు పైగా నిధులను నేరుగా జమ చేస్తారు.

NSD

**REV - 1-డే కౌంట్ డౌన్ యోగా:**

కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెలంగాణలోని, సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్లో " 1-డే కౌంట్ డౌన్ ఈవేంట్" ఈరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... భారతదేశం విశ్వగురువుగా నిలవడానికి మన సంస్కృతి, సంప్రదాయాలే కారణమని, ప్రపంచానికి మనదేశం అందించిన అత్యంత గొప్ప, అపురూపమైన కానుక యోగా అని అన్నారు.

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ... వేల సంవత్సరాలుగా మానవాళికి ఆరోగ్యకరమైన జీవనం , మానసిక ప్రశాంతత , ఆధ్యాత్మిక సమతుల్యతకు మార్గం చూపిన భారతదేశపు సనాతన జ్ఞాన సంప్రదాయం యోగా అని చెప్పారు. యోగా కేవలం వ్యాయామం కాదు అది జీవన విధానమని తెలిపారు.

**సౌండ్ బైట్ - శివ ప్రతాప్ శుక్లా**

కేంద్ర బొగ్గు గనుల ,శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రాచీన యోగాను ప్రపంచానికి పరిచయం చేసి అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రాచుర్యం కల్పించిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని అన్నారు. మోదీ చొరవతోనే ఐక్యరాజ్యసమితి అధికారికంగా జూన్ 21వ తేదీని 'అంతర్జాతీయ యోగా దినోత్సవం'గా ప్రకటించిందనీ. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని చెప్పారు.

**సౌండ్ బైట్ - కిషన్ రెడ్డి**

ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్, పలువురు ఎంపీలు , ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని యోగసనాలు వేశారు.

**GS/RNU/HYD**

**INTERNATIONAL YOGA DAY**

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా రేపు ఘనంగా జరుగుతుంది. ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా ' అనే ఇతివృత్తంతో ఈ ఏడాది వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇది అన్ని వయసుల వారికి యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ వేడుకల్లో భాగంగా కేంద్ర సంస్కృతి మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న 100 చారిత్రాత్మక , ప్రసిద్ధి చెందిన ప్రదేశాలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. కాగా , కోల్కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు.

**NSD**

**PREZ -YOGA DAY**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. సదర్‌లోని గ్యారిసన్ గ్రౌండ్‌లో

ఉదయం ఏడున్నర గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం, రాష్ట్రపతి రాణి దుర్గావతి విశ్వవిద్యాలయంలో జరిగే 36వ స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

మరుసటి రోజు సోమవారం రాష్ట్రపతి కూనో నేషనల్ పార్క్ ను సందర్శిస్తారు. సహరియా గిరిజన తెగకు చెందిన ప్రజలను, చీతా ట్రాకర్లను, పార్క్ క్షేత్రస్థాయి సిబ్బందిని కలుసుకుని వారితో ముచ్చటిస్తారు.

**NSD**

**REV. NTA-EXAM PREPAREDNESS**

రేపు జరిగే నీట్ యూజీ పునఃపరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల్లోని 565 నగరాల్లో మొత్తం 22.79 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షను పర్యవేక్షించేందుకు 2 లక్షల మందికి పైగా సిబ్బందిని నియమించారు. అక్రమాలను అరికట్టేందుకు సీసీటీవీ నిఘా, బయోమెట్రిక్ వెరిఫికేషన్, జీపీఎస్ ఎస్కార్ట్ వాహనాలతో వివిధ రకాల భద్రతను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఈరోజు దేశ వ్యాప్తంగా NTA మాల్ డ్రిక్ చేపట్టింది. రాత్రి 8 గంటల వరకు ఈ మాక్ డ్రిల్ కొనసాగుతుంది. పరీక్షల్లో మోసాలకు కారణమయ్యే చట్టవిరుద్ధమైన కంటెంట్ వ్యాప్తిని అడ్డుకోవడానికి టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది.

**NSD**

**GOVT---12-YEARS---EMPOWERED-INDIA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో భారతదేశం 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాల ఆధారంగా అద్భుతమైన మార్పును సాధించింది. ఈ కాలంలో పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. గత 12 ఏళ్లలో భారతదేశపు సాంకేతిక రంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. ఇందులో సెమీకండక్టర్ రంగం అభివృద్ధి,

అంతరిక్ష స్టార్టప్‌ల అపారమైన వృద్ధి అత్యంత కీలకమైన మైలురాళ్లుగా నిలిచాయి. జాతీయ భద్రత, ఆర్థిక స్థితిస్థాపకత , డిజిటల్ సార్వభౌమత్వానికి పునాది అయిన సెమీకండక్టర్ రంగాన్ని బలోపేతం చేయడానికి 2021 డిసెంబర్‌లో 76 వేల కోట్ల రూపాయల వ్యయంతో 'ఇండియా సెమీకండక్టర్ మిషన్' ప్రారంభమైంది.

మరోవైపు, 'ఇండియన్ స్పేస్ పాలసీ- 2023' ద్వారా అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి పూర్తి అనుమతులు లభించాయి. దీని ఫలితంగా రిజిస్టర్డ్ స్పేస్ స్టార్టప్‌ల సంఖ్య 2014లో కేవలం ఒక్కటే ఉండగా, నేడు 400 కు పైగా ఉన్నాయి. ప్రస్తుతం దాదాపు 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ, వచ్చే 10 ఏళ్లలో 40 నుండి 45 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

NSD

**CRICKET IND VS AFG**

భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో మూడో, చివరి మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఇప్పటికే 2-0 తో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు, ఈ మ్యాచ్ కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

NSD

**MORN- IMD**

పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కేరళ, మాహే ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. జమ్మూ-కశ్మీర్, ఉత్తరాఖండ్, హర్యానా, పంజాబ్, చండీగఢ్, ఢిల్లీ,

తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తర కర్ణాటకలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

**NSD**

**NEELAM:HC DP-I**
**20.06.2026**
**REV PREZ ODISHA VISIT**

Prime Minister Narendra Modi arrived at Pahadpur in Odisha's Mayurbhanj district today. He was warmly received by Odisha Governor Dr Hari Babu Kambhampati and Chief Minister Mohan Charan Majhi. Earlier, President Droupadi Murmu had reached her village Pahadpur to celebrate her 68th birthday in presence of the Prime Minister. The two leaders are scheduled to offer prayers at the sacred Santhali Jahera and Ho Jahera groves and visit the Skill Development Centre and Pahadpur School, highlighting initiatives aimed at empowering tribal communities through education and skill development. Later in the day, the President and the Prime Minister will participate in a major public programme at Rairangpur marking the completion of two years of the Odisha Government. Development projects worth over 47,000 crore rupees will be inaugurated and foundation stones laid across sectors including energy, infrastructure, healthcare, education and irrigation. Both the President and Prime Minister will also address a large public gathering on the occasion.

**<><>Prakash Dash, Rairangpur, MAIL, 1202 HRS**

**TRIPTI :: JAIRAJ MP-I 20.06.2026**
**GOVT - 12 YEARS - EMPOWERED INDIA**

India has undergone a remarkable transformation, driven by the principles of Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas and Sabka Prayas under the visionary leadership of Prime Minister Narendra Modi in the last 12 years. During this period, the Modi government carried out many flagship initiatives for the welfare and empowerment of the poor, farmers, women and youth. Akashvani News brings you a special feature: 12 Saal-Vishwas Ke, Vikas ke, Jankalyan ke. Today, we focus on the government's transformative initiatives driving the vision of an empowered India.

**(VC AMAN ENG-HIN )**

***Over the last 12 years, the Government has driven a structural transformation in India’s high-tech landscape. Two of***

***the most significant pillars of Empowered India are the development of a semiconductor ecosystem and the explosive growth of space startups. Strategic policy shifts have converted the aspiration of the semiconductor ecosystem into operational manufacturing and design units. Semiconductors are the foundation of national security, economic resilience, digital sovereignty and future competitiveness. The India Semiconductor Mission was launched in December 2021 with a massive outlay of 76 thousand crore rupees, offering fiscal support of up to 50 per cent for silicon fabs, compound semiconductor facilities, assembly and testing units, and chip design. By 2026, the government launched Semiconductor Mission 2.0, allocating one thousand crore to industry-led research and training centres to drive technology development and build a future-ready skilled workforce. Speaking about the semiconductor mission 2.0, Electronic and IT Minister Ashwini Vaishnaw highlighted that while Mission 1.0 successfully established the foundational building blocks for this complex industry, Mission 2.0 will focus on deepening the ecosystem***

**Byte- Aswhini Vaishnaw**
**https://x.com/ANI/status/2063990911567012092?s=20**

***The Indian Space Policy-2023 enables and permits private entities to carry out end-to-end space activities, including undertaking launches, satellite realisation and operations, data acquisition and dissemination and ground stations. After that, the number of registered Space Start-ups has gone up from just 1 in 2014 to more than 400 as of date. It boosted the country's booming private space economy. India's space economy is now valued at about 8.4 billion dollars and is expected to grow four to five times over the next eight to ten years, potentially reaching 40 to 45 billion dollars. Talking to Akashvani News, Anil Prakash, Director General of the Space Industry Association of India, said that the country is currently home to more than 400 space-tech startups. These enterprises are actively innovating across critical segments, including satellite development, launch vehicles, earth observation, and data services.***

**Byte- Anil Prakash (GNR MAIL)**

***Through the breakthroughs of the Semiconductor Mission and a thriving private space sector, India's journey toward a developed nation is being realised today as an empowered India. Aman Yadav, Akashvani News, Delhi.***

**<><>CB/AMAN/0713**

**TRIPTI :: JAIRAJ MP-I 20.06.2026**

**PREZ -YOGA DAY**

President Droupadi Murmu will be the chief guest at the state-level International Yoga Day programme in Jabalpur, Madhya Pradesh tomorrow. The event will begin at 7:30 am at Garrison Ground in Sadar. After the Yoga Day event, the President will reach Rani Durgavati University, where she will attend the university's 36th convocation ceremony as the chief guest. Following this, the President will leave Jabalpur for Gwalior at 1 pm.

On Monday, the President will visit Kuno National Park, where she will meet members of the Sahariya tribal community, cheetah trackers, and the park's field team.

**ABHINAV GOEL/BHOPAL/MAIL/0805**

**TRIPTI MP-I 20.06.2026**

**REV. NTA-EXAM PREPAREDNESS**

National Testing Agency (NTA) will conduct a nationwide mock drill today ahead of NEET-UG re-examination 2026. It is part of the preparations to ensure the smooth, secure and transparent conduct of the examination. More from our correspondent:

**VC- SHIVANG**

***The National Testing Agency has said that it is fully prepared for the smooth, fair and transparent conduct of the National Eligibility Cum Entrance Test (NEET) UG 2026 re-examination, which is scheduled tomorrow. In a statement, NTA said that the exam will be conducted across 551 cities in India and 14 cities abroad for over 22.79 lakh candidates. The agency noted that more than two lakh personnel, including observers, coordinators, police forces and administrators have been deployed. The NTA noted that multi-layered security framework has been put in place***

***<u>to ensure a fair and transparent examination. It include CCTV surveillance, Aadhaar-based biometric verification and GPS-enabled vehicles with police escort for movement of examination materials. The re-examination will be conducted from 2 pm to 5:15 pm in pen-and-paper mode. SHIVANG MISRA , AKASHVANI NEWS, DELHI</u>***

Separately, **the Delhi High Court yesterday upheld** the Centre's decision to temporarily block Telegram ahead of the re-examination, observing that the platform's architecture enables rapid amplification of unlawful content and that narrower measures had failed to curb misuse linked to examination fraud.

**<<>> CB/ ANI/SHIVANG/0737**

**TRIPTI MP-II 20.06.2026**

**CRICKET IND VS AFG**

In Cricket, the third and final ODI between India and Afghanistan will be played at the MA Chidambaram Stadium in Chennai this afternoon. The match is scheduled to begin at 1:30 PM. The hosts have already secured the series with a 2-nil lead and will be aiming to complete a clean sweep of the three-match series. Meanwhile, fast bowler Harshit Rana has joined the Indian squad for the final ODI after recovering from a knee injury.

The Shubhman Gill-led side won the opening ODI by seven wickets in Dharamshala. The rain-affected match was reduced to 25 overs per side. India then claimed a comfortable 170-run victory in the second ODI in Lucknow, with centuries from captain Shubman Gill and Ishan Kishan.

Earlier in the tour, India also defeated Afghanistan in the one-off Test match by an innings and 300 runs inside three days.

**<><><> RR/NET/0506**

**TRIPTI MP-I 20.06.2026**

**MORN- IMD**

India Meteorological Department (IMD) has forecast heavy to very

rainfall over Sub Himalayan West Bengal and Sikkim today. The met department has predicted heavy rainfall over Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram Tripura, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala and Mahe. IMD said that thunderstorm accompanied with lightning and gusty winds are likely to prevail over Jammu-Kashmir, Uttarakhand, Haryana, Punjab, Chandigarh, Delhi, East Madhya Pradesh, Vidarbha ,Andhra Pradesh, Telangana and North- Interior Karnataka.

Meanwhile, East Uttar Pradesh, Bihar, Madhya Maharashtra, Konkan and Goa may experience heat wave conditions today.

**SHIVANG/0715**